# సహవాసం

ప్రొద్దున్నే మొఖము కడుక్కొని "అమ్మా! తుండుగుడ్డెక్కడుందే? కనపడటంలేదు. కాస్త చూసివ్వమ్మా." అని కేకేశా.

"ఆఁ. ఇక ఇదే పనినాయనా! ఇంకేం పని లేదిక్కడ నాకు. ఇరవైఏళ్లు వచ్చినా నీకు అన్నీ అందిస్తూ కూర్చోవాల్సిందే. ఎవరొత్తుతారు బాబూ! నీకీ వత్తులన్నీ. అందుకనే పెళ్ళి చేసుకోమంటే విన్నావూ? ఆవిడగారొస్తే, సరిదిద్దుకుపోతుందిగా అటువంటివన్నీనూ."

ఇదీ అమ్మ సమాధానం-చాలరోజుల నుండీ, ముఖ్యంగా, ఈమధ్య ఆ సంబంధం కాదన్నదగ్గరనుండీ ఈ కసుర్లు, విసుర్లు, వినొస్తున్నాయి మాటిమాటికీ. హుఁ కాకపోతే తుండుగుడ్డకూ నా పెళ్లికీ లంకేమిటి?

ఎంత వెదికినా తుండుగుడ్డమటుకు కనపడలేదు. మళ్ళీ అమ్మ నడగటానికి, ధైర్యంలేదు. అడిగినా లాభంలేదు, మళ్ళీ నాల్గుతిట్లు తిని మాడు బొప్పి కట్టించుకోవటంతప్ప.

కాని మొఖం తడి ఆరిపోతుందొకవైపు. చేసేదేమీలేక పంటిపై చొక్కాతోనే (దానితోనే కాలేజి కెళ్లాలి) తుడిచేసుకున్నా.

కాని హృదయంలోమటుకు, అమ్మ మాటలఘాటు, పోటు సమసిపోలా. నేనెంతగానో ప్రేమించే అమ్మకే,నా ఈనిరసన! నేనేం, కొండమీద కోతిని తెచ్చిపెట్టమన్నానని ఈ నిష్ఠురత!

సరే! కుర్చీలో కూలబడి 'జువాలజీ టెక్స్ట్, తీశా చదవటానికి. పేజీలన్నీ అలానే ఉన్నాయి. మధ్యలో బొమ్మలు కత్తిరించబడి ఉన్నాయి. నాకడుపు మండిపోయింది. ఇది వెధవ కృష్ణుడిపనే. పట్టుకొని ఎముకలు విరగగొడదామన్నంత కోపమొచ్చింది. వెంటనే ఇంట్లోకి పోయి చూశా. ఎక్కడా కనిపించలా' వాకబు చేస్తే అప్పుడే బళ్లోకి వెళ్లాడట. ఇక ఆ పట్టున బడికెళ్ళి చితగగొట్టాలన్నంత పిచ్చికోపము వచ్చింది.

పదిగంటలు కాగానే కాలేజికి బయలుదేరుతూ, నాన్నను అడగలేక అడిగా, ఒక పదిరూపాయలు కావాలని. ఎందుకనడిగితే, ఇవ్వాళ ఫ్రెండ్స్‌తో కలసి ఎగ్జిబిషన్‌కు వెళ్లుతున్నానని చెప్పా.

"ఏం, ఎగ్జిబిషన్‌రా! ఏముంటుందక్కడ మహాఁ! అనవసరంగా డబ్బుదండగ. నాదగ్గర ఇప్పుడేమీ లేదే" అన్నాడు.

"అలాకాదునాన్నా! ఐదురూపాయలన్నా ఇవ్వండి," అన్నా.

"నా పర్సులో ఇప్పుడు కానీకూడ లేదురా. నన్ను విసిగించకు," అని తేల్చి చెప్పాడు నాన్న మొఖం ముడుచుకుని.

ఇక లాభములేదని పుస్తకాలు తీసుకుని సైకిల్ దగ్గరకు వెళ్లేటప్పటికి అది కాస్తా పంచర్ పడుంది. ఇది తప్పకుండా ఆ ఫ్యాక్ గాడిపనే. ఎక్కడెక్కడో చక్కర్ కొట్టొచ్చుంటాడు. టైం అరగంటే ఉంది. ఆ ఫ్యాక్ కోసము చూశా, మొఖము వాచేటట్లు చీవాట్లుపెట్టి పోదామని. కాని వాడెటు మాయమయ్యాడో పత్తాలేదు.

ఇక ఎట్లానో దారిలో షాపుదగ్గర పంచర్ బాగుచేయించుకొని బయలుదేరా.

దారిలో దీపక్‌మహల్ మలుపులో ఒక బుక్‌స్టాలుంది. ఒక సైకిల్‌వాలా సైకిల్ తొక్కుతూనే, ఆ స్టాలులోంచి కనబడుతున్న సినిమాతారల ముఖచిత్రాలను పారజూస్తూ, వాటిలో లీనమైపోయి అమాంతం వచ్చి నాసైకిల్‌కు ఢీకొట్టించాడు. తను ఏదో ధ్యాసలో మునిగుండి తప్పుదారిని సైకిల్ తొక్కుతూవచ్చి నాపై పడ్డందుకు క్షమాపణ వేడుకోకపోగా, "ఏం, మిస్టర్! కళ్లు కనపడటంలా" అని దబాయించి కళ్ళురిమి వెళ్ళిపోయాడు.

ఇంతలో ఉంది న్యాయం! ఏమిచేయాలిటువంటి వాళ్ళను? ఇది సర్దుకుని తిరిగి నా వాహనం ఎక్కుతున్నానో లేదో, ఓ సైకిల్ రిక్షావాడు సాంతం నాకాలు మీదుగానే నడిపించుకపోతున్నాడు. కనీసం, ఏమి జరిగిందోనని, వెనక్కైనా తిరిగి చూడకుండా. ఇంక నాకు కోపం ఆగలా. ఆ రిక్షావాణ్ని పట్టుకుని అక్కడే చంపేద్దామనిపించింది.

"అరేయ్, రిక్షా; వెధవ రేస్కెల్. నిలబడక్కడ. నిలబడమంటే" అంటూ వాడి దగ్గరకు చేరా. "ఏంరా! వెధవ! కళ్లు కనపడటంలా," అన్నానో లేదో ఆ రిక్షాలో ఆయన ఏదో కార్మికసేవకుడులాగా ఉన్నాడు-"ఏయ్, మిస్టర్! కొంచెము జాగ్రత్తగా వాడు మాటలు. ఎందుకలా అనవసరంగా తిడతావు వాణ్ని? వాడుమటుకు నీలాగా, మనిషికాదూ! తోటి మానవుణ్ని అలా పశువులాగా చూడొచ్చా?" అని ఎదురొన్నాడు.

ఈదెబ్బతో నిజంగా నేను నిర్విణ్ణుడినైపోయాను. హరి భగవంతుడా! ఎవరిప్పుడు నిజంగా వాడ్ని పశువులాగ జూస్తున్నారు! చూడటమేమిటి! ఆ పెద్దమనిషి ఒకవైపున వాడ్ని పశువులాగే ఉపయోగించుకుంటూ వాహనం ఎక్కి కూర్చుని, పైగా నేను జూస్తున్నానట వాడ్ని పశువులాగ. ఇదంతా చూస్తుంటే కడుపులో ఏదో కార్చిచ్చు రేగుతూంది, ఎందుకనో.

మొత్తముమీద కాలేజి చేరి క్లాస్ కెళ్ళేటప్పటికి పది నిముషాలు లేటయింది. బొటనీ లెక్చరర్ తన సెకండ్ హాండ్ విజ్ఞానాన్ని అనర్గళంగా అప్పచెప్పకపోతున్నాడు ఎవరు విన్నా, వినకపోయినా. పర్మిషన్ తీసుకుని క్లాస్‌లో కెళ్ళి కూర్చున్నా.

కొంచెము సేపటికి యధాప్రకారమే "కంపౌండర్! కంపౌండర్!" అని కేకలు బయలుదేరాయి క్లాస్‌నలుమూలలా. ఇది



పుస్తకం మధ్యలో బొమ్మలు కత్తిరించబడి ఉన్నాయి!

★ ఆత్రేయ ★

మా లెక్చరర్ గారికి అవసరముకొద్దీ స్టూడెంట్స్ పెట్టవలసొచ్చిన నిక్ నేమ్. ఈ అవసరమైన నిక్ నేమ్ ఎందుకంటే, మా కాలేజీలో బోటనీ లెక్చరర్ కీ కెమిస్ట్రీ లెక్చరర్ కీ ఒకే పేరుంది. కెమిస్ట్రీ లెక్చరర్ డాక్టర్ డిగ్రీ సంపాదించాడు గాబట్టి, అయనన్నందరూ, 'డాక్టర్' అంటారు. మా బోటనీ లెక్చరర్ పోయిన సంవత్సరమే వచ్చారు మా కాలేజికి. మరి ఇద్దరి పేర్లూ ఒకటే కావటంవలన సంభాషణలో ఎవళ్లు ఎవరాఅని గుర్తుంచుకోవటం చాల దుస్తరంగా ఉండేది. ఎటుగూడి డాక్టరుగా రొకాయన ఉండనే ఉన్నారు, కాబట్టి ఈ క్రొత్తాయనను కంపౌండర్ అందాం అన్నాడు ఛలోక్తిగా ఓ క్లెవర్ స్టూడెంట్. ఇకనేం! ఈయన ఆరోజునుండీ ఈ పేరనే బరగుతున్నాడా కాలేజిలో.

ఇక ఆయన పిరియడప్పుడల్లా ఇదేగోల. ఈరోజుకూడ అలాగే సాగిపోతున్నది. ఈరోజు ఎందుకో ఆయన మా బెంచిలవైపే చూస్తున్నాడు. నిజానికి, ఆ గోలచేసేవాళ్లు ఉన్నది డా మా బెంచీల్లోనే. కాని ఆయన ఈసారి ఉండిఉండివచ్చి అమాంతం నన్ను పట్టుకుని క్లాస్ లోంచి వెళ్ళిపొమ్మన్నాడు. కారణమేమంటే నేను నవ్వుతున్నానట. అందుకని నేనే ఆ విధంగా అనుంటానని ఆయనగారనుకున్నారట.

నాజన్మలో నాకింతవరకు గోలచేయటమంటే అసలు చేతకాదు. ఇష్టముకూడలేదు. కాని ఎవరన్నా గోలజేస్తుంటేమటుకు నవ్వుతాను. ఆపుకున్నా ఆనవ్వు ఆగదు. అది నాలో పుట్టుకతో వచ్చిన బలహీనత.

కాని ఆయనకేం తెలుసు, అసలుగోల చేసేవాళ్లు ఎప్పుడూ నవ్వరని. ఎంతసేపు ఎన్ని విధాల నేను నిర్దోషినని వాదించినా ఆయనగారు తన జడ్జిమెంటును, ఉపసంహరించుకోలా. ఇక చేసేదిలేక బయటకొచ్చేశాను. కాని దీనితో నిజంగా పిచ్చెత్తినట్లయి పోయింది నాపని.

ఈ తీరికలో అలా 'నోటీస్ బోర్డ్' వైపు వెళ్ళి ఒకసారి చూసొచ్చి వరండాలోవచ్చి నుంచున్నాను. సాయంత్రపు ఎగ్జిబిషన్ విషయము మాటిమాటికి మెదడులో దొలుస్తూంది. ఇంతలో 'గోపీ' ఇటొస్తూ కనపడ్డాడు. వాడు నావద్ద ఎప్పుడు తీసుకుంటేనేం, ఇప్పటికి మొత్తము పదిహేను రూపాయలదాకా ఇవ్వాలి. ఎప్పుడడిగినా పాతవి చెల్లించకుండానే క్రొత్తబాకీ పెడుతుంటాడు. కాని ఇవ్వాళెట్లాగయినా గొంతుమీద కూర్చొని కొంతవరకైనా వసూలుచేద్దామనుకున్నాను. కాని ఎప్పటిలాగే వాడు మొండిచెయ్యి చూపెట్టాడు. కాదు, చాల అవసరమనీ, ఇవ్వకతప్పదనీ, పట్టుబట్టి అడిగాను. తెగలాగితే తెగిఊరుకుంటుందన్నట్లుగా అయింది వాడితోటి వ్యవహారం. "ఏమిటోయ్, ఇలా గొంతుమీదొచ్చి కూర్చొని పీడిస్తావ్. మార్వాడీసేట్లు, కాబూలీవాలాలన్నా నయమే నీకంటే" అంటూ ఏకు మేకులాగ తేలాడు. అక్కడకు చేరిన వాడి స్నేహితులు కూడ వాడికి వత్తాసుఇస్తూ, నేనేదో 'షైలాక్' అయినట్లు చూడసాగారు నావైపు. వాడి మాటలు, వాళ్ళమాటలు వింటుంటే, నాకు ఆశ్చర్యము, అసహ్యము కూడ వేశాయి. కాని చేయగల్గినదేముంది? చివరకు విసుగొచ్చి "ఎప్పుడిస్తావు? తేల్చి చెప్ప"మన్నా వాడితో. "ఉన్నప్పుడ"న్నాడు వాడు, వాడికేమీ ఇవ్వాల్సిన బాధ్యత అసలు లేనేలేనట్లు. ఇంక వాడితోటి ఏమిమాట్లాడుతాం! కాని లోపల కోపంతో రక్తంమటుకు ఉడికిపోతూంది.

నాలుగ్గంటలకు కాలేజిఅయిపోగానే ఇంటికి బయలుదేరా. దారిలో సుగుణమాట జ్ఞాపకమొచ్చింది.

ఆ అమ్మాయి మొన్న మోహన్ని నోట్సివ్వమని అడగటం నేను చూశా. వాడిమొఖం వాడెక్కడన్నా, సినిమా పత్రికలు, లేకపోతే, మోహిని, రేరాణులు, తీసుకవచ్చి ఇవ్వమంటే ఇస్తాడుగాని, ఈ నోట్సెక్కడ తెచ్చిఇవ్వగలుతాడు? ఆ అమ్మాయి మరి అంతటితో ఎవ్వర్నీ తిరిగి అడక్కుండా ఊరుకుంది. ఇది నాకు చాల ఆశ్చర్యంగాఉంది. నన్నడగకూడదూ, ఎన్నిరోజులుంచుకుంటానన్నా మారు మాటడకుండా ఇచ్చేవాడిని. కావాలంటే నేనే శుభ్రంగా వ్రాసిచ్చేవాడిని.

ఆ అమ్మాయి సిగ్గుపడి నన్ను అడగటం లేదేమోనని, నేనే మాట్లాడి ఇద్దామని నిశ్చయించుకున్నాను. కాని ఆ అమ్మాయి, నిన్న ఇవ్వాళకూడ కాలేజికి రాలేదు. ఆ అమ్మాయి ఇల్లు నాకు తెలుసు కాబట్టి ఇంటికి వెళ్ళి ఇద్దామని నిశ్చయించుకున్నా.

నిజంగా సుగుణ ఇల్లు సమీపిస్తుండగానే మనస్సులో తియ్యటి తలపులు మెదలాడుతుంటే, ఒడలంతా పులకరింప నారంభించింది. సుగుణ ఇంటికెళ్ళి ఆవరణలో అడుగు పెట్టగానే వాళ్ళ ప్యూన్ తారసిల్లాడు. వాడితో చెప్పా సుగుణను చూడాలనీ, సుగుణతోనే మాట్లాడాలనీ.

ఇంతలో సుగుణ వచ్చింది. ఆ దగ్గరున్న కుర్చీలో కూర్చోమనన్నా అనకుండా,



"మీ నోట్సు అక్కరలేదండీ; మీరు శ్రమపడి మా ఇంటికల్లా వచ్చారు."అంది.

ఆశ్చర్యపోయి, వింతమృగాన్ని చూసినట్లు చూడసాగింది నావైపు.

"ఇదిగో మీరు నోట్సు కావాలన్నారు కదూ మోహన్ తో. నిన్ననే చూశాను క్లాస్ లో ఇద్దామని. కాని నిన్న, ఇవ్వాళ కూడ రాలేదు మీరు కాలేజికి. అందుకని ఇంటికి తీసుకొచ్చాను" అని సుగుణ కళ్ళల్లోకి చూశా.

"థేంక్స్. కాని నాకేమీ నోట్సు అక్కర్లేదండీ. మీరు శ్రమపడి మా ఇంటికల్లా వచ్చారు"అంది నవ్వుతూ. ఆ నవ్వులో ఒకవిధమైన, నిరసన, హేళనా, కొట్టొచ్చినట్లు తొణికిసలాడినవి.

"మరి మీరు మొన్న మోహన్ని అడిగితిరే!" ఆశ్చర్యాన్ని దాచుకోలేక అడిగేశా.

"ఏమిటి! ఇది మోహన్ దా అండి. అవును. అడిగాను, అయితే ఇలా ఇచ్చిపొండి. తనే ఎందుకు రాకూడదో మోహన్." అన్న సుగుణ మాటల్లో, మోములోకూడ, ఎక్కడలేని ఆనందము హుషారు వెల్లి విరిశాయి, నోట్సు మోహన్ దనుకునేటప్పటికి.

"అతనసలు నోట్సు వ్రాయడండీ ఈ నోట్సు నాదే. మీనోట్సు, కంప్లీట్ గా లేకపోవటంవలన చదువు సాగటంలేదేమోనని తెచ్చా"

ఈసారి ఈమాటలు వినేటప్పటికి సుగుణ మోము చిన్నపోయింది.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
తెల్ల వెండ్రుకలను పోగొట్టును
రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసనగల "మహామోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెండ్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులరానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటి చూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 9-0-0 సగము నెరిసివుంటే, ఒకసీసా రూ 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 7/- 3 సీసాలు రూ 18/- ఇది పని చేయదని నిరూపించిన రూ 500/-
INDRA LABORATORIES,
P. O Raj Dhanwar (H Bhag)

కుట్టుపని స్వబోధిని (తెలుగు)
Self Tailoring and Cutting Teacher"
కొత్త పద్ధతిలో కత్తిరించి కుట్టు పాఠములు గలది. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 32 పేజీలు 36 పటములుగల పుస్తకము అ. 12 పోస్టుఖర్చులు అ. 5-మహారాజ పుస్తకశాల అరుణాచల మొదలి వీధి, 26 బీటు, మద్రాసు.

మురళి క్రాసువర్డ్సు
పోటీ నెం. 19 - సీలు ఆన్సరు
2 2 2 2 1 2 2 1 2 2 2 2 1
మా మరుసటి పోటి ఉచిత కూపనుకు
నేడే ఒక కార్డు వ్రాయండి :
మురళి క్రాసువర్డ్సు
పలమనేరు (చిత్తూరు జిల్లా)

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ హాల్సు పార్కు రోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు. నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ.

"అదాండీ! ఇప్పుడు మీ నోట్సేమీ అక్కరలేదు లెండి నాకు. మొన్న ఎట్లానో సులోచనదగ్గర అడిగి తీసుకుని, వ్రాసేసుకున్నానులెండి" అని ఇంట్లోకి వెళ్ళిపోతోతూ అంది.

సుగుణకోసం అలమటించే ఈ పాడు ప్రాణం నన్ను ఊరుకోనివ్వలా.

"పోనీ ఇంకేమన్నా ఫిజిక్స్, కెమిస్ట్రీ నోట్సులు కావాలా అండీ ?"

"అబ్బబ్బ, నాకేమీ అక్కర్లేదండీ. మీరిక వెళ్లొచ్చు." అంటూ వెనక్కు తిరిగి చూడనైనా చూడకుండా ఇంట్లోకి జారుకుంది.

నిలువునా నీరైపోయాను. హతాశుడనై ఇంటికొచ్చి యాజీచైరులో కూలబడ్డా. జరిగినదంతా నా మెదడుకు కీలాగ పనిచేసి, కదిలింప నారంభించింది.

ఈరోజునుండి డైరీ వ్రాసుకుందామని కొన్న డైరీ టేబిల్ మీద కనపడుతోంది. వెంటనేతీసి ప్రొద్దుట్నుండి జరిగిన ఈ ముఖ్యమైన ఘటనలన్నీ వ్రాశా. ఆ వ్రాసిన వాటిని ఒక్కసారి సింహావలోకన చేసే టప్పటికి, వెంటనే చెప్పనలవిగాని ఆవేశము ఆవేదన అలముకున్నాయి నాలో. ఒక్కొక్క సంఘటన చదువుతున్న కొలదీ, ఒక్కొక్క విధముగా, నాలో క్రోధావేశాలు ఆశ్చర్య సంభ్రమాలు పెరిగిపోజొచ్చాయి.

ఏమిటి! ఇంట్లో రక్తసంబంధీకుల దగ్గర నుండి బయట రిక్షావాడు, సైకిల్ వాలాలు, క్లాస్ లో లెక్చరర్, నా డబ్బుతిన్న ఫ్రెండ్, నేను ప్రాణప్రదముగా ప్రేమిస్తున్న సుగుణ అంతా నాకు విరోధులేనా! ఆలోచిస్తున్నకొద్దీ నాకు, అంతా ఏదోఒక విధంగా, కాకపోతే తరతమభేదాలలో, అపకారంచేసినట్లే ననిపించారు. నన్ను ఏడిపించటమే వాళ్ళ ముఖ్యోద్దేశములాగ కనిపించింది.

నాలో అప్రయత్నంగా ప్రతీకారేచ్ఛ ప్రబలింది. ఇక నామనస్సు నా స్వాధీనంలో లేదు. వీళ్ళంతా ఇలా బాధిస్తుంటే నేనెందు కూరుకోవాలి? నేనంత చేతకానివాడనా? అసలు మెత్తనివాణ్ణి చూస్తే మొత్త బుద్ధవుతుందట ఎవరికైనా! ఏం? నేనుమటుకు ఎందుకు మెత్తగాఉండాలి? మాటకుమాట వంటికివన్ను, కంటికికన్ను, జవాబుచెబుతాను. ప్రతివాడికీ ప్రతీకారముచేసి వదులుతాను. తిరిగి డైరీ చూశా. ఆ రోజు మొట్టమొదటి నేరం చేసింది మా తమ్ముడు కిష్టాయ్. టేబిల్ మీద జువాలజీ టెక్స్ట్ చూసేటప్పటికి, నాకోపం అసలే చరమస్థాయికి పోయింది.

వెంటనే 'అరేయ్, కిష్టాయ్,' అని ఇంట్లోకి పొయ్యేటప్పటికి, వాడు ముందుగానే పసిగన్నాడుగామాలి, ప్రక్కవాళ్ళింట్లో వెళ్ళి దూరాడు. అసలు వాడికి ప్రొద్దున్న నేను కేకలువేసిపోయిన సంగతి ఎవరో చెప్పుంటారు. అందుకనే వాడు నేనువచ్చినప్పటినుండీ తప్పుకు నే తిరుగుతున్నాడు. అయినా వదలిపెడతానా వెధవాయిని? ప్రక్కవాళ్ళింట్లోనుంచి లాక్కొచ్చి అమ్మ అడ్డమొచ్చినాకూడా నెట్టేసి, చావ చితగ్గొట్టొదిలిపెట్టా.

ఇక ఆపని తీర్చుకవచ్చి తిరిగి కుర్చీలో కూలబడ్డా. తమ్ముడ్ని కొట్టినదెబ్బలకు ఇంకా చేతులు తిమ్మిర్లు పుడుతూనే ఉన్నాయి. అవిధంగా హూనంచేసి వదిలిపెట్టానన్నమాట వాడివళ్లు.

ఇప్పటికి ఒక ప్రతీకారము సెగ్గించా. అయినా మనస్సులో ఇంకా ఆ క్రోధావేశము తగ్గలా. ఎలా తగ్గుతుంది, ఇంకా నన్ను అవమానపరచిన ముఖ్యులంతా అలానేఉంటే. కాని చేతిక్రింది తమ్ముడైతే, ఎన్నితన్నినా నక్కినపేనులాగా పడున్నాడుగాని, పైవాళ్ళ పైన ఎట్లా దెబ్బకుదెబ్బ తీర్చుకోవటం? వాళ్ళపై దెబ్బకుదెబ్బ తీయాలంటే ముందు నానా హంగామాకు, దెబ్బలాటలకు దిగాలి. అందుకు సిద్ధంగా ఉన్నా నా అంటే సిద్ధంగాలేను.

నా అశక్తతకు నాకే నాపైన కోపము, అసంతృప్తి, ఉక్రోషము, అన్నీ వచ్చాయి. మనస్సు పూర్తిగా విచలితమైపోయింది. ఇంతలో దృష్టి టేబిల్ మీద తెరచి పడియున్న ఓ పత్రికపై పడింది. కనపడుతున్న పేజీ క్రింద భాగంలో ఈక్రింది వాక్యము ఉంది.

"అపకారబుద్ధి నిన్ను శత్రువుకంటె హీనపరుచును. ప్రతీకారబుద్ధి నిన్ను అతనితో సమానుని చేయును. క్షమ, ఓర్పు నిన్ను తనికంటె అధికుని చేయును" బెంజిమిన్ ఫ్రాంక్లిన్.

దానిని అప్రయత్నముగా ఇంకా రెండు మూడుసార్లు చదివాను. ఆ వాక్యము అమాంతము నాకు తెలియకుండానే నా మెదడులోనికి ప్రయాణము చేసింది. అంతదనుక నా మెదడులో వీస్తున్న అశాంతి వీచికలన్నీ ఒక్కసారి అంతరించాయి. దానంతటదే పరిపూర్ణ ప్రశాంత తేర్పడింది హృదయంలో. నాకు చాల ఆశ్చర్యమే వేసింది, నాలో వచ్చిన ఈ ఆకస్మిక మార్పు చూసేటప్పటికి.

చక్కగా అది నా ప్రస్తుత సమస్యకు ఏదో తిరుగులేని పరిష్కార మిస్తున్నట్లుగా

తోచింది. ఎడారిలో ఒయాశిస్సులా అనిపించింది. నిత్యజీవితసత్యాన్ని ఇంత నిర్దుష్టంగా ప్రబోధిస్తున్న ఈ అమర వాక్కును తరచి తరచి ఆలోచిస్తున్న కొద్దీ దానిలోని గొప్పతనము దానంతటదే ఇంకా ఎక్కువగా స్పష్టము కాజొచ్చింది.

ఈసత్యాన్ని అందరూ గుర్తించి పాటించితే ప్రపంచములో మానవుని జీవితము, ఎంత మాననీయముగా ఉంటుంది!

ఇక ఇదే వాక్యాన్ని నా జీవితానికి అన్వయించి చూసుకున్నా వెంటనే.

మొట్టమొదటి విషయంలో, జయించానటంలో ఏమీ అతిశయోక్తి లేదు. అసలు నాకింతవరకు ఎవరిమీదా పెద్ద శత్రుత్వము లేదు. ఒకరూ అరా ఉన్నా వాళ్ళకెప్పుడూ అపకారముచేసిఎరుగను. అందుచేత ఒక వేళ ఉన్నావాళ్ళకంటె తక్కువయ్యాననే ప్రశ్నేరాదు.

ఇక రెండో విషయము ప్రతీకారము. ఇప్పుడు నన్నెదుర్కొన్నది సరిగ్గా ఇదే సమస్య!

"ప్రతీకారబుద్ధి నిన్నతనితో సమానుని చేయును" అన్నాడు ఫ్రాంక్లిన్.

ఆలోచించ సాగాను. అసలు ప్రతీకారమంటే ఏమిటి? ఒకరు మనకేటి అపకారము చేసి మన మనస్సుకుగాని, శరీరానికి గాని కష్టము గల్గించాడో, అదే అపకారమును అదే మోతాదులో గాని, లేక చేతనైతే రెట్టింపుగాగాని వాడికి ముట్టజెప్పి వాడ్ని కష్టపెట్టటం, మళ్లీ వాడు మరికాస్త రెచ్చిపోయి మనల్ని దెబ్బగొట్టటానికి చూడటం, మళ్ళీ మన ప్రతీకారం. మళ్ళీ వాడు_మళ్ళీ మనం-ఇక దీనికి అంతేమిటి? ఎప్పుడు? ప్రత్యర్థికి ప్రతీకారము చేయగలశక్తి యున్నంతవరకు, లేక ఇద్దరిలో ఎవ్వరో ఒకరు సర్వనాశనమయ్యేవరకు ఇలా జరుగుతూపోవలసిందే!

ఈ మన ప్రతీకారంవల్ల శత్రువు మారతాడా అంటే మారడు. పైగా దీనివలన ఒరిగేదేమిటి? ఏ బాధనైతే అతనివలన పొంది మనము కష్టపడుతున్నామో, అదే బాధను, లేకపోతే అంతకంటె ఎక్కువ బాధను వాడిచేత అనుభవింపజేయటం. అంతే. దీనివలన మనబాధ ఏమన్నా తప్పటంగాని తగ్గటంగాని జరుగుతుందా అంటే అదేమీలేదు. అసలు మనము అవతలివ్యక్తివల్ల పొందిన బాధను స్వానుభవముచే తెలుసుకొనివుండి కూడా, తిరిగి దానిని వాడిచేత అనుభవింపజేయటంలో అర్థమేమిటి? కేవలం ఒకవిధమైన పశుసంబంధమైన ఉద్రేకము, మానవబలహీనతానూ!

ఈవిధంగా ఆలోచిస్తున్నకొద్దీ "ఆ చెంపకొడితే ఈ చెంప చూపించు" అన్న క్రీస్తు మహాత్ముని సూక్తిలోని మహత్తు నాకిప్పుడు బాగా అర్థమయింది. దీనితో అసలు ప్రతీకారము చేయటమనే పనే ఒక పశుకృత్యముగా తోచింది. ఇటువంటి ఆలోచన వచ్చినందుకు ఒకవిధమైన భయము వేయసాగింది.

అసలింతకుముందు ఎవరికైనా ప్రతీకారము చేశానా? చేసినట్లు నాకు జ్ఞాపకములేదు. అసలు అటువంటి ఆలోచనలే నాకు తట్టలేదు ఇంతకు ముందెప్పుడూ. మరి ఈ రోజే ఆలోచన ఎందుకొచ్చినట్లు? కళ్ళొక్కసారి మళ్ళీ వ్రాసిన డైరీ పేజీమీదకు పోయినవి. తీరాచూస్తే, ఏ ఒకటో రెండో మినహాయిస్తే తక్కినవన్నీ సర్వసామాన్యముగా రోజూ జరిగే సంఘటనలే ఈ రోజూ అందులో ఉన్నవి. అయితే ఎప్పుడూ ఇలా క్రోధావేశాలకు లోనుకాలేదే! ఈ ప్రతీకారేచ్ఛ జనించలేదే! కారణం సహజంగా నాది ప్రతీకార ప్రకృతి కాకపోవట మొకటీ, రెండోది ఎప్పుడు జరిగినవాటిని అప్పుడు మరచిపోతూ ఉండటం.

మరి అలాగే ఈరోజుకూడా ఎందుకు మర్చిపోలేక పొయ్యాను. దానికి కారణం క్రొత్తగా ఆరంభించిన ఈదినచర్య లేఖనమేనని, నే నింతకుముందు కొద్దో గొప్పో నేర్చుకున్న డిడక్టివ్ లాజిక్ తేల్చి చెప్పింది.

"ఆరోజు జరిగిన సంఘటనలన్నీ ఒక్కచోట జేర్చి చూసుకునేటప్పటికి, వేర్వేరు ఘటనల సంఘటిత సమిష్టి ఆవేశబలము, నా సహజ శాంతభావాన్ని లొంగదీసి, ప్రతీకారేచ్ఛను ప్రబలింపజేశాయి" అనే నిశ్చయానికి రావటానికి నాకెంతో కాలము పట్టలా.

ఎంత పనిచేసింది ఈ దినచర్య హాబీ!

ఇంతలో "మన కెందుకురా, ఈ దినచర్యలు గినచర్యలన్నీ? ఏదో గొప్పవాళ్ళకుగాని అలాటివన్నీ" అని డైరీ కొనేటప్పుడు వెంటఉన్న రామూ అన్నమాటలు జ్ఞప్తికొచ్చాయి.

వెంటనే ఒక్క క్షణముకూడా ఆగకుండా, ఆ దినచర్యతోసహా డైరీ మొత్తాన్ని పర పర చించి అవతల పారేశాను. వెంటనే అప్పటివరకు ఎంతో ఇరుకునబడిఉన్న హృదయం ఒక్కసారి సువిశాలమయినట్లనిపించింది. ఎవరు ఎన్నికష్టాలు తెచ్చిపెట్టినా తిరిగి పల్లెత్తి ఒక్కమాట అననీయని నూతనమైన ఓ శక్తి నాలో ఆవిర్భవించినట్లయింది. ఆ సహనంలో నే ఏదో అమరసుఖానుభూతి గోచరించింది.

ఇంతలో 'పరపర డైరీ చించేసిన శబ్దమయేటప్పటికి ఇంట్లో ఏడుస్తున్న తమ్ముడు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

వాడ్ని చూసేటప్పటికి నాహృదయం ద్రవించిపోయింది. వెంటనే ఎత్తికొని లాలించిందాకా మనస్సు ఆగలా.

"ఇంకెప్పుడూ కొట్టనులేరా కృష్ణుడూ" అనేటప్పటికి వాడు వెంటనే, "ఇంకెప్పుడూ నీ పుస్తకాల్లో బొమ్మలు చించనులే అన్నయ్యా" అన్నాడు. ★


వైబ్రో
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

KL
కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★

వెల రు 12/-లకు తగ్గింపబడినది
బైనాక్యులర్సు
అమెరికా-జపాన్‌లో
తయారుచేయబడినది.



10 నం.లు పూచీ దూరపు వస్తువులను ముఖం ముందుకు తెచ్చు శక్తివంతమై అనేక విధముల వర్తకులు ఉపయోగకరమైన వస్తువు ...